ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.06.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నరేంద్రమోదీ ప్రభుత్వం సృజనాత్మక పద్ధతుల ద్వారా ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తుంద ని, భద్రతా సంస్థలు సమన్వయంతో పని చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
2. సిక్కింలో వరద ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టారు.
3. పార్లమెంటు భవన సముదాయంలో గొప్ప నాయకులు , స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలు ఒకే చోట ఏర్పాటు చేసిన ప్రేరణా స్థలాన్ని ఉపరాష్ట్రపతి జగ్ దీప్ ధన్ ఖడ్ ఈరోజు ప్రారంభించారు.
4. ఆకాశవాణిలో ప్రసారమయ్యే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ ప్రసంగాలు ఈ నెల చివరి ఆదివారం నుంచి పున:ప్రారంభవుతాయి.

**NEW SHAH - AMARNATH YATRA:** నరేంద్రమోదీ ప్రభుత్వం సృజనాత్మక పద్ధతుల ద్వారా ఉగ్రవాదాన్ని నిర్మూలించి ఉదాహరణగా నిలుస్తుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు ఒక ఉన్నత స్థాయి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన అన్ని భద్రత సంస్థలు ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సమన్వయంతో పనిచేసే సకాలంలో త్వరితగతిన స్పందన ఇచ్చేలా చూడాలని చెప్పారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదంపై పోరాటం నిర్ణయాత్మకమైన దశకు చేరుకుందని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్లో అంతకుముందు వ్యవస్థీకృత ఉగ్రవాదం భారీ స్థాయిలో ఉండగా, ఇప్పుడు కేవలం ఒక పరోక్ష యుద్ధానికి తగ్గిపోయిందని ఇటీవల జరిగిన సంఘటనలు రుజువు చేస్తున్నాయని హోం మంత్రి అన్నారు . భద్రత సంస్థల మధ్య

సమన్వయం ఉండాలని సమస్యత్మక ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో భద్రత సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆయన సూచించారు. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానాన్ని అనుసరించాలని అంటూ ఆయన జమ్మూ కాశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని కూకటి వే ళ్లతో పేకలించి పారేసేంత వరకు ప్రభుత్వం విశ్రమించబోదని , అన్ని ప్రయత్నాలు చేస్తుందని చెప్పారు. భారత ప్రభుత్వం కాశ్మీర్ లోయలో చేసిన ప్రయత్నాలకు సానుకూల ఫలితాలు వచ్చాయని ఉగ్రవాద సంబంధిత సంఘటనలు గణనీయంగా తగ్గాయని ఆయన అన్నారు . భద్రత పరిస్థితి మెరుగైందన్న విషయాన్ని జమ్మూ కాశ్మీర్లో పర్యటకుల సంఖ్య పెరగడం ప్రతిఫలిస్తోందని, జమ్మూ కాశ్మీర్ పాలన యంత్రాంగం భద్రత దళాల కృషివల్లే లో క్ స భ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారని , ఈసారి రికార్డ్ స్థాయిలో ఓటర్లు ఆ రాష్ట్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. జమ్ము కాశ్మీర్లో భద్రత పరిస్థితితో పాటు అమర్నాథ్ యాత్ర ఏర్పాట్లను కూడా అమిత్ షా ఈ సమావేశంలో సమీక్షించారు . వార్షిక అమర్నాథ్ యాత్ర ఈనెల 29వ తేదీన ప్రారంభమై ఆగస్టు 19వ తేదీ వరకు కొనసాగుతుంది. జాతీయ భద్రత సలహాదారు అజిత్ దోవల్ , జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహ్ కేంద్ర హోం కార్యదర్శి అజయ్ భల్లా ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ , సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ మనోజ్ పాండే , సైనిక దళాల సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేదితో సహా సైన్యంలో ఉన్నతాధికారులు , కేంద్ర సాయుధ పోలీస్ బలగాల డైరెక్టర్ , జనరల్ కాశ్మీర్ డిజిపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , ఇతర ఉన్నత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.**(NSD)**

**HARDEEP PURI-CONG:** కర్ణాటకలో ఇంధనం ధరలు పెంచినందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పెట్రోలియం ఖనిజవాయువు మంత్రి హరదీప్ సింగ్ పూరి తీవ్రంగా విమర్శించారు . రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పైన ఈ నెల 15వ తేదీన అమ్మకం పన్ను పెంచడంతో .. ఇంధనం ధరలు లీట ర్ కు మూడు రూపాయల చొప్పున పెరిగాయి. ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు 8 వేల 500 ఇస్తామని, తాము చేసిన వాగ్దానాన్ని నెరవేర్చకపోగా కర్ణాటకలో కాంగ్రెస్

పాలనలో ఉన్న ప్రభుత్వం ఈ ధరల పెంపుతో ప్రజలపై భారం మోపిందని పూరి ఆరోపించారు. ద్రవ్యోల్బణం గురించి ఇతరులను విమర్శించే కాంగ్రెస్ లీటర్ కు ఎనిమిది రూపాయల చొప్పున సుంకాలు విధించడం ద్వంద్వ వైఖరికి సూచనని ఆయన విమర్శించారు.(NSD)

**EVE SIKKIM EVACUATION:** సిక్కింలో వరద ప్రాంతాల్లో సహాయ రక్షణ పునరుద్ధరణ చర్యలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి . ముఖ్యంగా మంగన జిల్లాలో తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో సహాయ రక్షణ చర్యలు ముమ్మరంగా చేపట్టారు . రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రి పింక్ స నాఫ్గేల్ లేప్చ జిల్లా పాలన యంత్రాంగంలో ఉన్నతాధికారులతో కలిసి తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన 15 మంది విదేశీ పర్యాటకులతో సహ దాదాపు 2000 మంది పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు హెలికాప్టర్ల ద్వారా తరలించేందుకు చర్యలు చేపడుతున్నారు . అయితే వాతావరణం ప్రతికూలంగా ఉండడంతోనూ కొండ చరియలు విరిగిపడి రహదారులు మూసుకుపోవడంతోనూ వెంటనే సహాయ చర్యలు చేపట్టలేకపోయారు. వరద ప్రాంతాల్లో చిక్కుకుపోయిన పర్యాటకులందరినీ సురక్షితంగా హోటల్స్ లో ఉంచామని , వాతావరణ పరిస్థితి మెరుగు కాగానే వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తామని, మంగన్న జిల్లా కలెక్టర్ తెలియజేశారు . రాష్ట్రంలో నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు, కొండ చర్యలు విరిగిపడ్డ సంఘటనల్లో ఇంతవరకు తొమ్మిది మంది మరణించగా 2000 మంది వరద ప్రాంతాల్లో చిక్కుకుపోయారు. మృతుల కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున ఎక్స్గ్రేషియా సంబంధిత ఎమ్మెల్యేల ద్వారా ఇప్పటికే చెల్లించారు. (NSD)

**MEDAK:** తెలంగాణలోని మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న హింసకాండకు సంబంధించి తెలంగాణ పోలీసులు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ , బీజేపీ మెదక్ పట్టణ అధ్యక్షుడు ఎం నయం ప్రసాద్, భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడితో పాటు మరో ఏడుగురిని అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెప్పారు.

బక్రీద్ రోజు బలి ఇచ్చేందుకు మెదక్ లోని మిన్హాజ్ ఉల్ ఉలూమ్ మదర్-సా పశువులను కొనుగోలు చేసి , పశువులను మదర్-సా వద్దకు తీసుకురావడంతో స్థానిక హిందుత్వ సంస్థలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. అనంతరం పలువురు హిందుత్వ వాదులు , మదర్-సాకు చేరుకుని దాడి చేయడంతో అక్కడ ఉన్న అనేకమంది గాయపడ్డారని, వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారని తెలుస్తోంది. అనంతరం ప్రదర్శనకారులు ఆసుపత్రిపై కూడా దాడి చేసి రాళ్లు రువ్వడంతో పోలీసులు జోక్యం చేసుకుని లాఠీ ఛార్జ్ జరపవలసి వచ్చింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని , శాంతియుతంగా ఉందని మెదక్ పోలీసులు తెలియచేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. ఇదిలా ఉండగా గోషామహల్ భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు టి రాజాసింగ్ ను, శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ముందు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉదయం ముంబై నుంచి హైదరాబాద్ వచ్చిన రాజాసింగ్.. విమానాశ్రయం నుంచి నేరుగా అల్లర్లు జరిగిన మెదక్ కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న దృష్ట్యా ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.(DESK)

**DAY VP-PRERNA STHAL**: పార్లమెంట్ భవన సముదాయంలో కొత్తగా నిర్మించిన ప్రేరణ స్థలాన్ని ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ఈరోజు ప్రారంభించారు . రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ నారాయణ సింగ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు . రాజ్యసభ లోక్ సభ సభ్యుల అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గొప్ప నాయకులు స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు ఒకే చోట నివాళి అర్పించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ప్రేరణ స్థలాన్ని ఉపరాష్ట్రపతి ప్రారంభించడంతో ఇకపై నాయకులు సందర్శకులు వివిధ మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఏర్పాటు జరిగింది. ఈ మహనీయుల జీవిత గాథలను సందేశాలను సందర్శకులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అందుబాటులో ఉంచనున్నారు. దేశంలో గొప్ప విప్లవకారులు

ఆధ్యాత్మికవేత్తలు సాంస్కృతిక నాయకులు మొదలైన వారి విగ్రహాలు ఒకే చోట ఉండాలన్న లక్ష్యంతో ప్రేరణ స్థలాన్ని నిర్మించినట్లు లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా తెలియజేశారు. **(NSD)**

**REV GANGA DUSSEHRA:** ఉత్తర్ ప్రదేశ్ లో గంగా దసరా పండుగను ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రజలు గంగానది తీరానికి వచ్చి నది మాతకి నివాళులు అర్పిస్తున్నారు. ఈ సందర్భంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసి నది తీరాల్లో ఘాట్ల వద్ద పోలీసులు గట్టి నిఘా వేసి ఉంచారు అనేక చోట్ల అదనంగా పోలీస్ బలగాలను గజ ఈతగాళ్లను మోహరించారు. ఈ తెల్లవారుజామునించే అమరోహ మీరట్ కాన్పూర్ ఫరూకాబాద్ ప్రయాగ్రాజ్ గాజిపూర్ బలియా వంటి నగరాల్లో గంగానది తీరం వద్దకు వేలాదిమంది భక్తులు వచ్చి చేరారు. వారణాసిలోని 84 ఘాట్ల వద్ద గంగ దసరా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదేశాల్లో వేలాదిమంది భక్తులు పవిత్ర స్నానాలు చేస్తున్నారు . గంగా దసరా పండుగను గంగావతరణం అని కూడా పిలుస్తారు. గంగాదేవి ఈరోజే దివి నుంచి భువికి దిగి వచ్చిందని విశ్వాసంతో గంగావతరణ ఉత్సవం జరుపుకుంటారు. **(NSD)**

**PM-MANN KI BAAT :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , తన భావాలను దేశ ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమం 111వ ఎపిసోడ్ ఈ నెల 30వ తేదీన ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతుంది. ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే తొలి మన్ కీ బాత్ కార్యక్రమం. ప్రజలు తమ సలహాలు , సూచనలను ఈ నెల 28 లోగా టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800కు ఫోన్ చేసి గాని, నరేంద్ర మోదీ యాప్- మై గౌవ్ ఫోరమ్, ఇతర వేదికల ద్వారా తెలియజేయవచ్చు. **(NSD)**

**HP-SUMMER FESTIVAL**: హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లాలో అంతర్జాతీయ వేసవి ఉత్సవం జరుగుతుంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాన్ని గవర్నర్ శివప్రతాప్ శుక్ల నిన్న ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పర్యటకులు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నారు. స్థానికులు

పర్యటకులు ఈ సందర్భంగా స్వయం సహాయక బృందం ఏర్పాటు చేసిన ప్రదర్శనను చూసి స్థానిక ఉత్పత్తులకు కొనుగోలు చేస్తున్నారు. **(NSD)**

**Womens cricket :** మహిళ క్రికెట్లో భారత సౌతాఫ్రికా దేశాల మధ్య మూడు మ్యా ‌ ‌ చ్ ల వన్డే క్రికెట్ సిరీస్ లో మొదటి మ్యాచ్ ఈరోజు బెంగళూరులో జరుగుతోంది. టాస్ గెలిచిన భారత జట్టు ముందు బ్యాటింగ్ చేయాలని నిర్ణయించింది. 3 వన్డే మ్యాచ్ లతో పాటు సౌత్ ఆఫ్రికా మహిళల క్రికెట్ జట్టు ఒక టెస్ట్ మ్యాచ్ లో నూ మూడు టీ20 మ్యాచ్ లో నూ భారత జట్టుతో తలపడుతుంది. **(NSD)**

**ICC WC MATCH TODAY :** ఐసీసీ టి 20 ప్రపంచ కప్ క్రికెట్లో ఈ రాత్రి ఫ్లోరిడాలో జరిగే మ్యాచ్లో పాకిస్తాన్ గ్రూప్ ఏ లో ఐర్లాండ్ తో తలపడనుంది. ఇప్పటికే ఈ రెండు జట్లు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించినప్పటికీ ఈ మ్యాచ్లో విజయం సాధించేందుకు కృషి చేయనున్నాయి. భారత అమెరికాలో గ్రూప్ ఏ నుంచి సూపర్ -8 దశకు ఇప్పటికే చేరుకున్నాయి. **(NSD)**

**NEW SHAH - AMARNATH YATRA:** Union Home Minister Amit Shah today said, Narendra Modi government is committed to set an example by cracking down on terrorists through innovative means. Chairing a high level meeting in New Delhi, he directed all security agencies to work in a mission mode and ensure quick response in a coordinated manner. He highlighted that the fight against terrorism in Jammu and Kashmir is in its decisive phase and added that recent incidents show that terrorism has been forced to shrink from highly organized acts of terrorist violence to a mere proxy war. Home Minister emphasised on seamless coordination amongst the security agencies, identifying vulnerable areas and addressing the security concerns of such areas. Reiterating Zero Tolerance Policy against Terrorism, Mr Shah said that the government will leave no stone unturned in rooting out terrorism from Jammu and Kashmir. The Minister said that efforts of Government have yielded great positive results in the Kashmir Valley with significant reduction in terror related incidents. He noted that the improvement in law-and-order situation is reflected in record flow of tourists in the Valley. Mr Shah appreciated security agencies and Jammu and Kashmir administration for successful conduct of Lok Sabha elections, which witnessed record voter turnout in Jammu and Kashmir. During the meeting, Mr. Shah reviewed the security situation in Jammu and Kashmir and preparedness for Amarnath Yatra. The annual Amarnath yatra is set to begin on the 29th of this month and will continue until

the 19th of August. National Security Advisor Ajit Doval, Lieutenant Governor of Jammu and Kashmir Manoj Sinha, Union Home Secretary Ajay Bhalla, Director of Intelligence Bureau, senior Army officers including Chief of Army Staff General Manoj Pandey and Chief of Army Staff (Designate) General Upendra Dwivedi, Director General of Central Armed Police Forces, Chief Secretary, DGP of Jammu and Kashmir, and other senior officers attended the meeting.

**HARDEEP PURI-CONG:** Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri today slammed the Congress party for a hike in fuel prices in Karnataka. The fuel prices in the state were increased by 3 rupees after the state government hiked the sales tax on petrol and diesel on June 15 with immediate effect. In a social media post, Mr. Singh said that instead of fulfilling its promises of transferring 8,500 rupees per month to a woman of each family, the Congress-ruled Karnataka government has burdened the people of Karnataka in the state. The Minister further added that such a decision exposes the hypocrisy of the Congress which talks about inflation but levies approximately 8 rupees per litre to 12 rupees per litre additional VAT in comparison with BJP-ruled states.

**EVE SIKKIM EVACUATION:** In flood affected Sikkim, rescue, relief and restoration operations are on in full swing, particularly of the most affected District of Mangan. State Forest and Environment Minister Pintso Namgyal Lepcha along with senior officials of the district administration visited the most affected areas under Lower Jhushing and Ralak wards of the district. Around 10 households have been relocated to temporary accommodation for their safety. Efforts were made on Sunday to evacuate around 2,000 tourists including 15 foreigners stranded in Lachung and Chungthang in Mangan District through airlift and roadways under the supervision of State Tourism and Civil Aviation Minister Tshering Thendup Bhutia. However, it could not be implemented due to bad weather condition and road blocks from the landslides. Mangan District Collector Hem Kumar Chettri told Akashvani News that all the stranded tourists are safely placed at hotels as airlifting of them is currently impossible due to poor weather conditions and road connectivity also blocked at many places. He also said that once the weather condition permits, all possible arrangements will be made to ensure for safe return of the tourists. The incessant rains and landslides in the State have so far claimed nine lives and left around 2,000 tourists stranded in Mangan district. As a part of the relief measures, ex-gratia of four lakh rupees each has been disbursed to the next of kin of the deceased through concerned area legislators. Adequate rations have been put in stock to provide relief to the affected people of the district. Power and telecommunications, water supply and the basic essentials have been restored in most parts of the region as well. On Saturday, a high-level delegation from the Union Ministry of Road Transport and Highways met with the senior officials of the Roads and Bridges Department of State Government at Rangpo.

**DAY VP-PRERNA STHAL :** Vice President and Chairman of Rajya Sabha, Jagdeep Dhankhar will inaugurate the newly constructed 'Prerna Sthal' in the Parliament House

complex today. Deputy Chairman of Rajya Sabha Harivansh Narayan Singh and Minister of Parliamentary Affairs Kiren Rijiju will also attend the inauguration. All the Members of Rajya Sabha and Lok Sabha have also been invited to the programme. The 'Prerna Sthal' has been built in a way to ensure convenience of dignitaries and other visitors who will be able to see and pay tributes to the statues of great leaders and freedom fighters at one place inside the Parliament House Complex. An action plan has been made to make the life stories and messages of these great personalities available to the visitors through new technology so that they could get inspiration from them. Lawns and gardens have been laid around the Statues at 'Prerna Sthal'. Here, dignitaries and visitors will be able to easily pay their tributes to them and also take inspiration from their lives through QR code. After the unveiling of the 'Shilapatt' during the inauguration programme, dignitaries will offer floral tributes to the Statues. Lok Sabha Speaker Om Birla said that the Parliament has decided that all the statues of the great people of the country, revolutionaries, spiritualists and cultural leaders should be placed in one place at Prerna Sthal.

**REV GANGA DUSSEHRA:** In Uttar Pradesh, the auspicious festival of Ganga Dusshera is being celebrated across the state. Devotees from all walks of life have flocked to the bank of Ganga river to pay their respects. In the wake of the festival, security has been beefed up, with police maintaining vigilance at riverbanks and ghats on Ganga Dusshera. Additional police and post-divers have been deployed at the ghats. Thousands of devotees started arriving since early morning at the ghats of River Ganga in major cities like Amroha, Meerut, Kanpur, Farrukhabad, Prayagraj, Ghazipur and Ballia. In Varanasi special arrangements were made at all 84 ghats for the devotees who are arriving to take holi dip from all across the country. Ganga Dusshera is also called Gangavataran as it elebrates the holy descent of the Ganga to earth, which is believed to have occurred on this auspicious day.

**HP-SUMMER FESTIVAL:** In Himachal Pradesh, the International Summer Festival is in full swing in the capital, Shimla. Governor Shiv Pratap Shukla inaugurated the four-day International Shimla Summer Festival yesterday. On this occasion, the Governor described such events as helpful in preserving and promoting the rich culture of the state. A large number of tourists who have come to Shimla to get relief from the scorching heat of the plains are also enjoying the diverse culture showcased in the summer festival. Local people as well as tourists are taking great interest in the exhibition of products prepared by self-help groups during the summer festival.

**MEDAK:** The Telangana police arrested BJP Medak district president Gaddam Srinivas, BJP Medak town president M Nayam Prasad, BJYM president and seven others in connection with the violence in Medak town. They will be produced before the court, police said. According to reports, the management of Minhaj ul Uloom Madarsa in Medak had purchased cattle for sacrifice for Bakrid. Local members of right-wing organizations created a ruckus near the madrasa after the sacrificial animals were brought in. An hour later, the members of the right-wing Hindutva groups again reached the madrasa and launched an attack. Several people who were inside the madrasa received injuries and were shifted to a local hospital for treatment. Soon, police reached the spot and dispersed the crowd. Later, the mob attacked the hospital

as well and threw stones at the hospital building. Police intervened and resorted to a lathi charge to disperse the mob. Medak police said that the situation is under control and peaceful. Section 144 has also been imposed in the area to maintain law and order. Goshamahal BJP MLA T Raja Singh was taken into preventive custody at Rajiv Gandhi International Airport (RGIA), Shamshabad today. Raja Singh had arrived at the airport from Mumbai this morning and was planning to head to Medak where communal tension prevails over cattle transportation and sale issue

**PM-MANN KI BAAT :** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashwani on the 30th of this month. It will be the 111thepisode of the monthly radio programme and the first to be aired after Modi's re-election as the Prime Minister for the third consecutive term. People can submit their ideas and suggestions for the upcoming programme through the toll free number 1800-11-7800. People can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. All suggestion for the upcoming episode will be accepted till the 28th of this month.